హ్యాపీ న్యూ ఇయర్

- జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- కేక్‌లు కోసి.. స్వీట్లు పంచి సంబురాలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు

రుద్రంగి: న్యూఇయర్ కేక్ కట్ చేస్తున్న విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోనరావుపేట: నిమ్మపల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ

జిల్లా వ్యాప్తంగా సోమవారం 2024 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. కేక్‌లు కోసి.. స్వీట్లు పంచిపెట్టారు సంబురాలు చేసుకున్నారు. ఉదయం నుంచే ఆలయాల్లో పూజలు చేశారు. ఈ క్రమంలో స్థానిక నాయకులు ప్రజలకు న్యూ ఇయర్ విషెస్ చెప్పారు.

–వేములవాడ/ వేములవాడ రూరల్/ కోనరావుపేట/ రుద్రంగి/ బోయినపల్లి/ చందుర్తి/ సిరిసిల్ల రూరల్/ ముస్తాబాద్/ ఇల్లంతకుంట, జనవరి 1

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ–రాఘవ రెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని స్థానాచార్యుడు అప్పాల భీమాశంకర్, ప్రొటోకాల్ పర్యవేక్షకుడు శ్రీరాములు ఆశీర్వదించారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లిలోని బాప్టిస్ట్ చర్చిలో న్యూ ఇయర్ వేడుకలకు బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి విషెస్ చెప్పారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సర్పంచులు ఉన్నారు. అలాగే కోనరావుపేట మడలం సుద్దాలలోని చర్చి, రుద్రంగిలోని చర్చిలో విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ క్రైస్తవులతో కలిసి ప్రార్థనలు చేసి, కేక్ కట్ చేసి సంబురాల్లో పాల్గొన్నారు. తర్వాత రుద్రంగికి చెందిన నంద్యాడపు బుచ్చి మల్లయ్య, గడ్డం రాజవ్వ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో విప్, ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేశారు. బోయినపల్లి మండలం కొదురుపాకలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్‌రావు తన నివాసంలో కేక్ కట్ చేశారు. వేడుకల్లో వైస్ ఎంపీపీ నాగయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, ఏఎంసీ చైర్మన్ లెంకల సత్యనారాయణరెడ్డి, వైస్‌చైర్మన్ చిక్కాల సుధాకర్‌రావు, కొండగట్టు ఆలయ డైరెక్టర్ ముద్దం రవి, నాయకులు ఉన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు కేజీబీవీలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ హాజరై, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఎస్సీవో పావని, ఉపాధ్యాయులు ఉన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని సెస్ కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి మండల ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షాలు తెలిపి స్వీట్లు తినిపించారు. ఇక్కడ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ బాపురావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ కృష్ణ, సెస్ సిబ్బంది పాల్గొన్నారు. చందుర్తి మండలం మూడపల్లిలో గల సువార్త ప్రార్థన మందిరంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేయగా చిన్నారుల నాటక ప్రదర్శన ఆకట్టుకున్నది. దైవజనులు గోలి నర్సింహారెడ్డి బైబిల్ ప్రవచనాలను ఉపదేశించారు. ఇల్లంతకుంటలో ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి కేక్ కట్ చేశారు. మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మాధవరెడ్డి, డైరెక్టర్లు సృజన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, రాజు, దేవేందర్‌రెడ్డి, రామకృష్ణ, కొమురయ్య తదితరులు ఉన్నారు.

బోయిపల్లి: కొదురుపాకలో కేక్ కట్ చేస్తున్న రవీందర్‌రావు, సిరిసిల్ల రూరల్: కేజీబీవీలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ తదితరులు

కేటీఆర్‌ను కలిసిన నేతలు

గంభీరావుపేట: కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కొండూరి, మండల నేతలు

గంభీరావుపేట, జనవరి 1: హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావుతో పాటు మండల నేతలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, గంధ్యాడపు రాజు ఉన్నారు.

సిరిసిల్ల నేతలు..

సిరిసిల్ల రూరల్, జనవరి 1: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌ను సిరిసిల్ల నేతలు సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో కౌన్సిలర్ ఒగ్గు ఉమ, మాజీ ఎంపీటీసీ ఒగ్గు రాజేశం, శ్రీకాంత్, నక్క సుధాకర్, నామాపూర్ విఘ్నేష్ ఉన్నారు.

సిరిసిల్ల రూరల్: కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఒగ్గు రాజేశం, నేతలు

కేటీఆర్ గెలిచారని శ్రీవారికి మొక్కు చెల్లించాడు

సిరిసిల్ల రూరల్, జనవరి 1: మాజీ మంత్రి కేటీఆర్ సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఐదోసారి గెలువడంతో బీఆర్ఎస్ నాయకుడు తిరుపతి వేంకటేశ్వరస్వామికి మొక్కు చెల్లించుకున్నాడు. తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేటకు చెందిన బీఆర్ఎస్ నేత బండి దేవేందర్ యాదవ్ ఎమ్మెల్యేగా కేటీఆర్ భారీ మెజార్టీతో గెలిచేలా అనుగ్రహించాలని అసెంబ్లీ ఎన్నికలకు ముందు శ్రీవారికి మొక్కుకున్నాడు. కేటీఆర్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో సోమవారం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కు సమర్పించాడు. అనంతరం ఆలయ ఆవరణలో కేటీఆర్ ఫ్లెక్సీని ప్రదర్శించాడు.

తిరుపతిలో ఎమ్మెల్యే కేటీఆర్ ఫ్లెక్సీతో సింగిల్‌విండో డైరెక్టర్ దేవేందర్‌యాదవ్

లో వోల్టేజీ సమస్యలు పరిష్కారం

కోనరావుపేట, జనవరి 1: మండలంలో నెలకొన్న లోవోల్టేజీ విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తున్నామని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి పేర్కొన్నారు. మల్కపేట గ్రామంలో సోమవారం ఎనిమిది నూతన విద్యుత్ స్తంభాలతో పాటు 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. ఇక్కడ సర్పంచ్ ఆరె లత, ఉప సర్పంచ్ అంజయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉత్తేమ్ శ్రీనివాస్, నాయకుడు ఆరె మహేందర్, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఎస్ఐ దాసకు ఎస్పీ అభినందన

ఎస్ఐ దాస సుధాకర్‌కు పుష్పగుచ్ఛం అందించి అభినందిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ఇల్లంతకుంట, జనవరి 1 : డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పలు వాహనాలను సీజ్ చేసిన ఎస్ఐ దాస సుధాకర్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. మండల కేంద్రం తోపాటు పలు గ్రామాల్లో డిసెంబర్ 31న మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ఎస్ఐ సుధాకర్ చర్యలు తీసుకున్నారు. 9 బైక్‌లు, రెండు కార్లు సీజ్ చేశారు. దీంతో ఎస్పీ ఆయనను అభినందించారు.

ఆలయంలో కుంకుమ పూజలు

కోనరావుపేట, జనవరి 1: సుద్దాల గ్రామంలో చెన్నకేశ్వర స్వామి ఆలయంలో మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఆడబిడ్డలు కుంకుమ పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు మహిళలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేడు జాతర సమావేశం

కోనరావుపేట, జనవరి 1: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన మామిడిపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయ ఆవరణలో ఫిబ్రవరి 9న జరిగే మాఘ అమావాస్య జాతర ఏర్పాట్లపై తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్ రావు అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించనున్నట్లు జూనియర్ అసిస్టెంట్ కోల కమలాకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, అన్ని శాఖల అధికారులు హాజరు కానున్నట్లు వెల్లడించారు.

విద్యుత్ షాక్‌తో జీవాలు మృతి

గంభీరావుపేట, జనవరి 1: నర్మాలలో జంగం రాజుకు చెందిన రెండు మూగజీవాలు సోమవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాయి. మానేరు వాగు సమీప ప్రాంతానికి రాజు తన గొర్రెలు, మేకల మందను రోజూ మాదిరిగా మేతకు తీసుకుకపోయాడు. ప్రమాదవశాత్తు వాగు నుంచి సాగు నీరు తీసుకొస్తున్న వ్యవసాయ మోటర్ విద్యుత్ వైర్లు వాటికి తాకడంతో షాక్‌తో గొర్రె, మేక మృతి చెందాయి.

నేడు గామాల్లో ప్రజాపాలన

సిరిసిల్ల రూరల్, జనవరి 1: తంగళ్లపల్లి మండలం ఇందిరానగర్, జిల్లెల్ల, కస్బకట్కూర్, లక్ష్మీపూర్‌లో మంగళవారం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తారని ఎంపీడీవో లచ్చాలు పేర్కొన్నారు. గ్రామస్తులు ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబానికి సాయం

ఎల్లారెడ్డిపేట, జనవరి 1: బొప్పాపూర్‌కు చెందిన మహ్మద్ అజీజ్ ఇటీవల మేడ్చల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబానికి మసీద్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రూ.40వేలు ఆర్థిక సాయం అందించారు. మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్ హుస్సేన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఘనంగా పడిపూజ...

ఎల్లారెడ్డిపేట, జనవరి 1: మండల కేంద్రంలో సోమవారం అయ్యప్ప స్వామి మహాపడి పూజ ఘనంగా జరిపారు. గాంధీ ఏరియా నుంచి పుర వీధుల్లో స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదిక వద్ద వేదపండితుల ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

అయోధ్య రాముడి అక్షింతల ఊరేంగింపు

ఎల్లారెడ్డిపేట/ ఇల్లంతకుంట/ కోనరావుపేట/ బోయినపల్లి, జనవరి 1: కోనరావుపేట మండలం ధర్మారం, సుద్దాల, మరిమడ్ల, బోయినపల్లి మండలం దేశాయిపల్లిలో అయోధ్య రాముడి అక్షింతలను స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఆదివారం ఊరేగించారు. భజన సంకీర్తనల మధ్య పురవీధుల గుండా శోభాయమానంగా ఊరేగింపు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు గున్నాల అరుణ, ఉప్పుల దేవలక్ష్మి, మాట్ల అశోక్, ఒంటెల గోపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు కాశవేని మమత, కొంకటి శిరీష, తదితరులు ఉన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటు గాలిపెల్లిలో అయోధ్య పూజిత అక్షింతలు ఇంటింటికీ అందజేశారు. విశ్వహిందూ పరిషత్ మండలాధ్యక్షుడు ఎగుర్ల శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, నార్ల రాంకిషన్, ఎర్రోజు గోపాలచారి, రాజేశ్వరశర్మ, లింగారెడ్డి, ధనుంజయ్ ఉన్నారు.

అయోధ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రాములోరి అక్షింతలు ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చేరకోగా ఊరేగింపు కార్యక్రమాన్ని సర్పంచ్ పాశం సరోజన–దేవరెడ్డి దంపతులు ఘనంగా చేపట్టారు. సోమవారం గీతా మందిరం నుంచి అక్షింతలు ప్రత్యేక వేదికపై ఉంచి భక్తి గీతాలు ఆలపిస్తూ మార్కండేయ ఆలయం, వేణుగోపాలస్వామి ఆలయం, అంబేద్కర్ వీధి, సీతారామచంద్ర స్వామి ఆలయం వరకు శోభాయాత్రను నిర్వహించారు. ఇక్కడ ఉపసర్పంచ్ పెంజర్ల దేవయ్య తదితరులు ఉన్నారు.

బోయినపల్లి : దేశాయిపల్లిలో అయోధ్య రామమందిర అక్షింతలతో ప్రజాప్రతినిధులు, నాయకులు

తెలంగాణ ఉద్యమంలో కేకే పాత్ర శూన్యం

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్, నాయకులు

- వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేదిలేదు
- బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్

సిరిసిల్ల టౌన్, జనవరి 1: తెలంగాణ ఉద్యమంలో కేకే మహేందర్‌రెడ్డి కీలకంగా పనిచేశారంటూ కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని, ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్రానికి వ్యతిరేక పార్టీ అయిన వైఎస్సార్‌సీపీలో పని చేశారని బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్ గుర్తు చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి గురించి వ్యక్తిగత విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేకే మహేందర్‌రెడ్డి చొరవతోనే రాజన్నసిరిసిల్ల జిల్లా ఏర్పాటు జరిగిందని కాంగ్రెస్ నేత అన్నల్‌దాస్ భాను మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమం జరుగుతున్న క్రమంలో వైఎస్సార్‌సీపీ లో పని చేసిన కేకే గురించి ప్రజలందరికీ తెలుసన్నారు. అప్పటి మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని రూ.100 కోట్ల నిధులు కేటాయించి విలీన గ్రామాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. బీఆర్ఎస్ నేత కంసాల మల్లేశం మాట్లాడుతూ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ నేతలకు గర్వం పెరిగిపోయిందని విమర్శించారు. స్థానికంగా ఉండని మహేందర్‌రెడ్డికి సిరిసిల్లలో చోటు లేదన్నారు. ఎమ్మెల్యే కేటీఆర్ చొరవతో జిల్లాలో జరిగిన అభివృద్ధిని గమనించకపోవడం బాధాకరమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, బీఆర్ఎస్‌వై నాయకుడు మునీర్ నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్ సహకారంతో మండలాభివృద్ధి

ముస్తాబాద్, జనవరి 1: 2022–2023లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో మండలంలోని 22 గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి, సంక్షేమం జోడెద్దులా పరుగులు తీశాయని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ శ్రేణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022– 2023లో మండలంలోని 1412 మంది రైతులకు రెండు పంటలకు పెట్టుబడి సహాయం కింద రూ. 29,60,43,989 మంజూరే చేశారన్నారు. మండలంలో వివిధ కారణాలతో మరణించిన 53 మంది రైతులకు రూ.5 లక్షల చొప్పున 3,15,00,000 రైతు బీమా చెక్కులు అందించారని తెలిపారు. 2023లో మండలంలో 287 మంది అనారోగ్యంతో ప్రైవేట్ దవాఖానల్లో వైద్యం చేయించుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 81,01,500 చెక్కులు మంజూరయ్యాయన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అనాథ వృద్ధులకు ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల చేయూత

అనాథ వృద్ధులకు సరుకులు అందిస్తున్న ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు

గంభీరావుపేట, జనవరి 1: మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధుల ఆశ్రమానికి సోమవారం ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థులు రూ.18 వేల విలువైన నిత్యావసర సరుకులను అందించారు. తమ పాఠశాలలోని విద్యార్థులు కిడ్డీ బ్యాంకులో ఏడాది పొడవునా దాచుకున్న డబ్బులను పోగు చేసి వాటితో నూతన సంవత్సరం రోజున అనాథ వృద్ధులకు నిత్యావసర సరుకులు అందిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకుడు మల్లుగారి నర్సాగౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్‌రెడ్డి, పద్మజ, కిషన్, దేవరాజు, రాజు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు బైక్ పై నుంచి పడి ఒకరి మృతి

ఇల్లంతకుంట, జనవరి 1 : ప్రమాదవశాత్తు బైక్ పై నుంచి పడి ఒకరు మృతి చెందిన ఘటన సోమవారం రంగపేటలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎల్లవేణి పరశురాం (55) వల్లపట్ల గ్రామానికి పని మీద వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు బండరాయికి బైక్ గుద్దుకోవడంతో రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ పొలంలో పడి మృతి చెందారు. మృతుడి భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

సంఘాలు- కార్యవర్గాలు

చందుర్తి, జనవరి 1: చందుర్తి మండలం లింగంపేటలో మున్నూరుకాపు గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆకుల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడిగా కర్రె కరుణాకర్, కార్యదర్శిగా ఇందూరి రాజిరెడ్డి, సభ్యులుగా ఇందూరి రాజు, బండారి వెంకటి, ఇందూరి సాయి రెడ్డి, బండారి శేఖర్, కమటం లక్ష్మీరాజం, పొనుగంటి నారాయణ, దూరి పవన్, అలవాల బక్కయ్య, శ్రీరాముల రాములు ఎన్నికైనట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే తిమ్మాపూర్‌లో పురగిరి క్షత్రియ గ్రామ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్లపు దివాకర్, ఉపాధ్యక్షుడిగా ఎరువ మారుతి, కోశాధికారిగా ఎరువ దేవరాజు, సలహాదారుడిగా బుర్ర తిరుపతి, సంయుక్త కార్యదర్శులుగా కోట అనిల్, మెంగని చంద్రయ్య ఎన్నికయ్యారు.

ఆరె సంఘ కార్యవర్గం ఎన్నిక

వేములవాడ రూరల్, జనవరి 1: జయవరంలో ఆరె సంఘ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండ్రాల బాపురావు, ఉపాధ్యక్షుడిగా ఎండ్రాల ప్రసాద్, రైటర్‌గా కోలె అంజిబాబు, క్యాషియర్‌గా కాతుంబండ రాంప్రసాద్, కోశాధికారిగా ఎండ్రాల మల్లేశం ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

కేటీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల, జనవరి 1: నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌ను మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సచివాలయంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీ, కామర్స్ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సచివాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కొండగట్టులో ప్రముఖుల పూజలు

మల్యాల, జనవరి 1: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వేర్వేరుగా సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి సభ్యులు, అర్చకులు, అధికారులు విప్‌లకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వేంకటేశ్వరస్వామి, లక్ష్మీ అమ్మవార్లను దర్శించుకున్నారు. ఎన్నికల సమయంలో ఆది శ్రీనివాస్ అంజన్న ఆలయంలో ముడుపు కట్టినందున ఎమ్మెల్యేగా గెలిచి, విప్‌గా ప్రమాణం స్వీకారం చేసి ఆలయంలోని ముడుపును విప్పి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆలయ ప్రాంగణంలో తన కాన్వాయ్‌లోని వాహనాలకు ప్రత్యేక పూజ జరిపించారు. అనంతరం ఆలయ ప్రాకార మండపంలో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్‌కు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. ఆలయ ఈవో టంకశాల వెంకటేశ్, పాలక మండలి చైర్మన్ తిరుక్కోవెల మారుతీస్వామి, ఆలయ స్థానాచార్యుడు కపీందర్, ప్రధానార్చకుడు రామకృష్ణ, అర్చకులు పవన్‌కుమార్, జితేందర్, ఆలయ సిబ్బంది బుద్ది శ్రీనివాస్, శ్రీనివాసశర్మ, సునీల్, ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు వృద్ధాప్య భద్రత కల్పిస్తాం

జగిత్యాల, జనవరి 1: ఉద్యోగికి విరమణ అనంతరం వృద్ధాప్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అందులో పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరా భవన్‌లో తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉద్యోగికి విరమణ అనంతరం వృద్ధాప్య భద్రత అవసరమన్నారు. ప్రభుత్వం తన బాధ్యతగా తీసుకొని తప్పనిసరిగా పెన్షన్ అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించి ఆ దిశగా కట్టుబడి ఉందన్నారు. అందులో బాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసిందని జీవన్‌రెడ్డి గుర్తుచేశారు. సీపీఎస్‌తో 19 ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్న రెండు లక్షల ఉద్యోగులకు కొత్త సంవత్సర కానుకగా పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేశ్, జిల్లా కోశాధికారి గొల్లపల్లి మహేశ్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వీరబత్తిని శ్రీనివాస్, సందుపట్ల రమేశ్, బండారి సతీశ్, కొణతం నగేశ్, కేశెట్టి నవీన్, అనుమండ్ల నరేందర్, నాంపల్లి హరికృష్ణ, కొత్త వంశీ, గుండా శ్రావణ్, భక్తుల రమేశ్, సిర్ర శ్రీనివాస్, ఎగ్యారపు వెంకటేశ్, మహేందర్ అపెక్స్ హాస్పిటల్ యాజమాన్యం రమేశ్, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఉద్యోగులు

జగిత్యాల టౌన్/ జగిత్యాల కలెక్టరేట్ జనవరి 1: కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ బీఎస్ లతకు టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్, జిల్లా కార్యదర్శి నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, జిల్లాను నూతన సంవత్సరంలో కూడా సంక్షేమ పథకాల అమలులో ముందు వరుసలో ఉంచేందుకు కృషి చేద్దామన్నారు. అనంతరం ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిప